# సుబ్బారోపాఖ్యానం

"త్రాళలేనే—నే-తాళలేనే

తాళలేనే ఓయమ్మా" అని పాడించేస్తున్నాయి ఈ ఎండలు. కవిత్వ మొక తీరని దాహం అన్నాడుగాని కవి గుక్కెడు మంచి నీళ్ళివ్వకపోతే టక్కున చిచ్చిపోయేట్లున్నాం మనం. కవులకుగాని, నాన్ కవులకుగాని ఎండల్ని భరించడం కష్టమే! కొందరు కవుల వచన కవిత్వంలాగ ఈ ఎండలు మండిపోతుంటే జరిగే పెళ్ళిళ్ళు జరిగిపోతున్నాయి. ఏం సుఖ పడుదామని ఈఎండల్లో వీళ్ళు తగుదునమ్మా అని పెళ్లిళ్ళు చేసుకుంటారో అర్థకాదు. ఈ ఎండల్లో కాకపోయినా తరువాతేనా సుఖపడుద్దామనేమో వీరి ఆశ! పెళ్లిళ్లు చేసుకున్నవారంతా ఈ భూమ్మీద సుఖపడ్డం లేదని తెలిసీ పెళ్లి చేసుకోవటం మానలేకుండా వున్నారు జనం.

"మదన తాపమూ, అధికమాయెనూ. మాటలేల యిక రమ్మనవే," అని మదన తాపము ఎక్కువయిని విరహిణులు తమ చెలికత్తెలతో గోల పెట్టుకుంటారట. చెలికత్తెల విరహం కూడా కథానాసుకుడి ద్వారానే తీర్తుతుందో లేదో తెలియదుకాని ఎండలు లేకపోయిన కొందరాడవాళ్ల తాపానికి తలక్రిందులై పోయి తీరని భాధ లనుభవిస్తూ వుంటారు.

హీ పెక్కిపోయిన హీరోయిన్కి ఎండ చల్లగా వున్నట్లూ అదోరకమైన ఫీలింగు కలుగుతూవుంటుందంట. అంటే ప్రేమ వడదెబ్బ కొట్టిందన్న మాట. అమ్మాయిగారికి. గాడ్పులలో ప్రేమ వడగాడ్పులను కవుల అతిశయోక్తులతో కడు లబ్జుగా వర్ణించారు. మామూలుగా జ్వరం తగిత్తే కళ్లు మూసుకుని నిర్వ్యాజనంగా పడుకుంటారు. ప్రేమ జ్వర తీవత కలిగితే తాపోపశమనం అంతయార్ఘిగాకాదు. ఆ మదనతాపం ఎక్కువైన ప్రేమికులు చెల్లెక్కడం, గోడలు గోకడం, పిచ్చి చూపులు చూడటం, డూయెట్లు పాడడం లాంటివి చేస్తారు. వీటిని వర్ణించటం కవులకు హాబీ, కుట్టడం తేలుకి చెడ్డ సరదా అయినట్లు, లంజల్లారా ముంజెత్తినండని మా వూళ్ళో ముసలమ్మోహావీడ అరుస్తూ వుండేది. ముంజెత్తినాక కొబ్బరి బొండాల్ని కొట్టి ఆ నీరు తాగటం నైసుగా తరిగిన మామిడి ముక్కల్ని ఐసులోవేసి వెండి చెమ్చాతో నోటికి, చేతికి అడ్డులేనట్లుగా తింటూవుంటే "ఎరమెు గిరమ్మొ తలపై ఒక దోసెడు మన్ను చల్లి సుందరి మెరుసంగ పోలములు దాచిన ముద్దులు దొగిందించి శీధువాసుము" అన్న పద్యం గ్యాపకం వస్తుంది, అధర పానం అధరపానం అంటారుగాని కవ్వా, మండుటెండల్లో మిట్టమధ్యాహ్నం శుభ్రమైన చెరకు రసాల్ని ఫ్రిజ్లోంచి తీసి మూతగిల్లి క్రింద నొక్కుతూ రసం పీలుస్తూ వుంటే అధర సుధా రసం కంటె యిది చీపూ రిస్కులేనిది. తవుజండ్ టైమ్స్ బెటరు అని పిస్తుంది" చింత పండు పులుసులో యింత బెల్లం పప్పూ వేసి అందులో ఐసు ముక్కలు వేసి చీకితే అది అధరామృతం కంటె బెస్టుగా వుంటుందని యిది హాస్టల్సులో స్టూడెంట్సుకి టౌన్సుల లెక్కన సప్లయిచేస్తే విద్యార్థి సమస్యలకు విరుగుడుగా పనిచేస్తుందని ప్రేమతత్త్వజ్ఞులు సెలవిచ్చారు.

చంటి పిల్లలు ఏడాది దాటిన పిల్లలు మామిడి పండు తింటుంటే చూడముచ్చటగా వుంటుంది. పొట్టనిండా మూతీ కళూ చేతులూ తొడలూ అంతా రసం కారిపోతూ వాళ్లు ఆనందిస్తూంటే చూసేవారిజన్మ ధన్యం. కానివాళ్లు అత్తాత్తా అంటూ మన మీద దాడికొస్తే మనకది కంపకరంగా

వుంటుంది. తల్లికి మాత్రం చాలా యిబ్బంది. అందుకే రెండంటిస్తుంది వీప్మీద, ముద్దు తియ్యగా వుంటుందో లేదో తెలుసుకోవాలంటే ముందు చిన్న పిల్లల్ని ముద్దుపెట్టుకుని చూడాలి. పెద్ద వాళ్ళని ముద్దెట్టుకోవాలంటే అది హెవీ కష్టమవుతుంది. అన్యోన్యాన్ని, ఆపేక్షనూ ప్రదర్శించటానికి పశువులు మూతీ ముతీ రాసుకుంటాయి. ఒకదాని శరీరంతో మరొకదాని శరీరాన్ని రాసి త్రోసుకుని క్రిందపడి దొర్లుతాయి. ఫాదరీజ్ అనింపార్టెంట్. గొప్పంతా మదర్దే. అన్యోన్యానురాగాలను పక్షుల్నిచూసే మనం నేర్చుకుని వుంటాము. అని ఎగుర్తాయికదా గాలిలోను, మన కోర్కెలు




కూడా అలానే ఎగుర్తోవుంటాయి. పక్షులలో ఏకపత్నీ వ్రతం కూడా వుందట.

ఈ ప్రేమ గాఢంగా ప్రయాణంచేసి మాతృత్వం దగ్గరకొచ్చి స్టాపవుతుంది. మొన్నీ మధ్యన మావారు ఠిక్క మొహం వేసుకుని వుస్సురుస్సు రంటూ వచ్చి దిగులుగా కూర్చున్నారు. ఎండలో ఏదో జరిగి వుంటుంది. నెత్తిమీదేదైన వెట్టుకుని వెళ్లండని శతపోరుతూ వున్నాను. టోపికాని గొడుగుకాని నల్ల కాళ్లద్దాలుగాని ఆయనకు సిగ్గు. సిగ్గు చిమిడి నట్లే వుంది కాని వడదెబ్బ కొడుతుందని జాగ్రత్త అని వార్నింగిచ్చాను. ఇంతకీ ఆయనకు వడ దెబ్బ కాదట కొటింది. రోడ్డుమీద జరిగిన ఒక దృశ్యం తాలూకు ప్రభావంవలన ఆయన చింతా క్రాంతచిత్తులై డోలాందో

శమానసులై వడదెబ్బ కొట్టిన వారి కంటే హీనంగా ఫీలవుతున్నారట. ఏమాకథ స్వామి అన్నాను. ఓ నమస్కారం పెట్టారు. నాకెందుకండీ అన్నాను. నీకాదే....ఆ పందికి అన్నారు. నాకు చెడ్డకోపం వచ్చేట్టుంది. పందెవరు, పందీ కక్కనూ మతిగాని పోతోందా అని. స్కూ్రి యిచ్చాను.

అప్పుడు చెప్పారు రోడ్డు మీద వస్తుంటే ఒక పిల్లల పంది అదీంతా హోటలు దగ్గర రోడ్డు దాటుతూండగా ఒక పిల్ల పంది మోకాళ్ళ మించి ఒక హెరాల్డు కారు దూసుకుని పోయిందట అప్పుడా పంది పిల్ల యీడ్వలేక దీనంగా బాధతో గిలగిలా కొట్టుకుంటూ అర్చిందట ఇది చూసిన తల్లి పంది రోడ్డుదాటినదే ఆత్రంగా పరిగెత్తుకొచ్చి గోల చేస్తూ ఆ పిల్ల పంది చుట్టూ తిరుగుతూ ఏడుస్తోదంట ఆ తల్లి బాధ చూడ్డానికి హృదయవిదారకంగా వుందట. తల్లి ఏమీ చేయలేదు. కాని బిడ్డ దురవస్థపట్ల అది వ్యక్తం చేసిన ఆవేదన చాలా గొప్పగా సుస్ఫీంగా వుందంటున్నారు. మావారు. ఈ పందికి తన పిల్లల పట్లవున్న మమకారం మనుషుల్లో తోటి మనుషులపట్ల ఎందుకు కలుగటంలేదు? కంబోడియాలోకి సైన్యాన్ని పంపించిన నిక్సను స్వయిన్ పిగ్ అన్నారంటే పిగ్‌ని ఎంత అవమానించారోకదా అని మావారు చాలా బాధపడ్డారు. వియత్నాంలోజరుగుతున్న దేవిటి? కంబోడియాలో జరుగుతున్న దేవిటి?పందిత్వం కంటే మానవత్వం ఎన్నో రెట్లు అధోగతిలో వుంది.

పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా అన్నారు. పంది పజ్యం యిలా రాయదు. దాని సిగ్గొసిరికాని-ఎండ ఏవీ సుఖంగా వుండదు. వుండకపోయినా కవులు దానిని వర్ణించకుండా వుండదు. బాధలూ కష్టాలూ మన కిష్టం లేకపోయినా కవులు వాటిగురించే రాస్తారు. లోకంలో సుఖం వున్నట్లే దుఃఖం వుంది. సుఖాన్ని అనుభవించినట్లేగానే దుఃఖాన్ని కూడా అనుభవించాలి తప్పదు. ఈ లోకంలో అంతా దుఃఖమే ఉండి కొంచెం కూడా సుకం లేనట్లయితే ఆ వున్న దుఃఖాన్నే పంచదార కోటా పంచినట్లె మనం అందరికీ పంచాలి. కాని లోకంలో ఎక్కువగా వున్న దుఃఖం

గురించి కాకుండా తక్కువగా వున్న సుఖం గురించే చెప్పమంటారంతా. ప్రేయసి అంటూ లేనివాడికి దుఃఖం వుంటుందో మనకు తెలియదుగాని ప్రేయసిని కలిగివున్నవాడికి ఆమెతో ఎడబాటు దుస్సహంగానో వుంటుంది. అది లోక రివాజు లేనివాడు లేక ఏడుస్తూంటే వున్నవాడు వుండి ఏడుస్తాడు ఈ లోకంలో నిండుకున్నట్టువంటి దుఃఖాన్ని తగ్గించటానికి ప్రయత్నించటం మంచిదంటరా-మంచిదే మరైతే యుద్ధాలు అందుకే విధంగాను తోడ్పడవు. తల్లి గుణం ప్రేమించే గుణం యీ రెండూ లోపించిన తరువాత మనుషులు పందుల కంటె హీనంగా జీవిస్తారు.

పంది బురదమెచ్చు పన్నీరు మెచ్చునా అన్నారు. పందికి బురద అవసరం—పన్నీరు అవసరం లేదని కవులంతా తెలుసుకోవాలి. నిక్సన్‌ని పంది అని తిట్టకూడదు. అది చాలా తప్పు—బాంబులు తయారుసేవారి బాంబులు ఈ ప్రపంచాన్ని ఏలుతున్నంత కాలం బాంబులు ఎక్కడో ఒక చోట పడుతూ వుండాలి. ఇలా ఆలోచించి ఆలోచించి పంది గురించి బాధపడకండి సార్ లేవండి లేచి స్నానం చేసిరండి అన్నాను. మళ్లీ నమస్కారం చేశారు. బహుశా పందికే అయుంటుంది. నాకెందుకు చేస్తారు?